# విశాల భావాలు

## "కుమో"

బయటి ప్రకృతిని కౌగలించుకొని గుసగుసలాడుతోంది మసక వెన్నెల. బద్ధకంగా ఒళ్ళు విరుచుకుంటూ లేచి విశాల, కిటికీదగ్గర నిల్చుంది. కొండలమీదినుంచి వీచే చలిగాలికి గజగజ వణుకుతున్నాయి సరుకు చెట్లు. చెవులమీదకు జారిపోతున్న మఫ్లర్ను లాక్కుంటు ఏదో గొణుగుతున్న దోమను తరిమి వేసింది. వెధవ దోమలు! తేనెటీగల్లా ముసురుతున్న భావాలు ప్రస్తుతాన్నుంచి వెనక్కి ఇంకా వెనక్కి లాక్కుపోతున్నాయి: మనస్సు పొరల్లో నిక్షిప్తంగా ఉన్న గత జీవితానుభవాలు స్మృతిపథంలో ఛాయామాత్రంగా ద్యోతకమయ్యాయి. గతం, ప్రస్తుతం-పాలు, నీళ్ళు కలిసిన విధంగా మిళితమై ఉవ్వెత్తుగా సాగరతీరంలో తరంగాల్లా మనసు గోడను తాకుతున్నాయి. తను జీవితంలో మోసపోయిందా? కొన్ని అనుభవాలు జీవితంలో పొందిన తరువాత ఏ వ్యక్తికైనా అల్లాంటి ప్రశ్నకు సూటిగా జవాబు చెప్పడం అసంభవం.

ఎక్కడికిలా తననుంచి దూరమైపోతున్నాడు వాసు? యౌవనోద్రేకాల్లో తను కన్న కలలన్నీ కల్లలేనా? ఈ విధంగా గాక వాసు ఎలాగా హింసించినా సహించగలదు. తన వ్యక్తిత్వాన్ని మూర్తీభవింపజేసిందే అచంచలమైన సహనం. తనలో ఏమన్నా కల్మషం మిగిలిఉంటే వాసుకోసం తననుభవించిన విరహాగ్నిశిఖలలో కాలి కరిగిపోలేదా? వాసు కౌగిలిలో అతని హృదయకంపనానికి అనుకంపంగా తనను రూపొందించుకొని, అతని అనిర్వచనీయమైన స్వప్నాల్ని యథార్థం చెయ్యాలని చేసిన యత్నమే తన జీవిత సాఫల్యంగా భావించింది. అతడు తననరాల్లో ఎక్కించిన మహోద్వేగాన్ని, భావావేశాన్ని మరింత ద్విగుణీకృతంచేసి మధురాకృతితో మళ్ళీ అతనిలోనికి ప్రసరింపచేసి అతని కళాప్రపంచానికి ప్రతిబింబం కాగలిగింది. ఇప్పుడు గుంటూరు కలెక్టరుగా పనిచేస్తున్న జగదీశ్, మద్రాసులో లీడింగు లాయరుగా ఉన్న సాంబమూర్తి, కాశీలో పనిచేస్తున్న కృష్ణ - తన ప్రేమభిక్షను కాంక్షించి విఫలులైనవారిలో కొంతమంది. అయితే తను వాళ్ళందరినీ తిరస్కరించి వాసునే ఎందుకు మనసారా కోరి, తనవాణ్ణిగా చేసుకోవాలని తపించి, తపస్సుగా నిరీక్షించి, అతని సన్నిధినే మహాప్రసాదంగా స్వీకరించి వివాహం చేసుకుందో తన గ్రాడ్యుయేటు విజ్ఞానానికి అందని అనేక విషయాల్లో మొట్టమొదటిది. అతని కవితాశక్తి, రసదృష్టి తన హృదయ విపంచిపై క్రొత్తస్వరాల్ని మీటినమాట నిజమే. అతని కావ్యసృష్టిలో తను ఒక పాత్రయై తాదాత్మ్యం పొంది మరో లోకపు వాకిలి చెంత నిలచిన మాట అతిశయోక్తి కాదు. తనలో ఏవో తెలియని తీయని తలపుల తలుపులు తెరిచి, తన నరాల్లో అవ్యక్తానందపు వాగులు వేగంగా ప్రవహింపజేసేది - ఏదో ఒక నిబిడమైన శక్తి అతని వ్యక్తిత్వంలో నిండి ఉంది.

మబ్బుచాటునుంచి బ్రతికి బయటపడ్డాడు చంద్రుడు తెల్ల ముఖంతో, మందంగా వీచే గాలికి, తొణికాడుతుంటే చంటిబిడ్డల మూలుగుల్లా చిఱుశబ్దాలతో మునుకు తీస్తున్నాయి సరుకు చెట్లు. దీపం చుట్టూ తిరిగి తిరిగి అలసిపోయిన పురుగు గోడమీద వాలి సోలిపో



తను జీవితంలో మోసపోయిందా?

# ★ విశాల భావాలు ★

యింది. పొంచి ఉన్న బల్లి కబళించాలని దగ్గర కొస్తోంది. తలమీద మచ్చగ్గా వగులు చేసుకొని అప్రయత్నంగా గోడనున్న అద్దంలో తన ముఖం చూసుకుంది. భౌతిక స్వరూపాన్ని యథాతథంగా ప్రతిఫలింప జేస్తుంది అద్దం. కాని ఈ చక్షువులకు గోచరంగాని అంతర్యమూర్తినో! హృదయం అర్థం చేసుకొంటుంది. రక్తం నిజమని ఋజువు చెయ్యాలి. అది తన కెంతవరకు సాధ్యం? తన ముఖంలో ఒకప్పుడు వాసుకి కనిపించి కలలోకి ఈడ్చి కెళ్ళిన సుధామయ స్వప్నరేఖల కాంతిలోని సాంత్వన సుధావల్లువలు కాలవాహినిలో ఇంకిపోయాయా? తనని గురించిన నిజరూప ఛాయల్ని వాసు మనసులో చూచుకోవాలి. అతని కనుపాపల్లో పోల్చుకుని నిజమునిరూపించుకోవాలి, అంతవరకు తనకుశాంతి లేదు.

ఇంతలో బాబిగాడు మూలిగాడు. మెల్లగా వెళ్ళి చిచ్చుకొట్టింది. వాడు నాన్న కౌసం కౌబోలు చిట్టి చేతుల్తో కళ్ళు మూసుకునే వెదుకుతున్నాడు. దిండు దగ్గరగా జరిపింది. కౌగలించుకుని పడుకున్నాడు పిచ్చి తండ్రి! వాడు నవ్వుకుంటున్నాడు. ఏ స్వర్లోక పురివీధుల్లో విహారం చేస్తోందో వాడిమనస్సు. బుగ్గనుపడ్డ సొట్టచూసి మురిపెంతో ముద్దెట్టుకుంది. అచ్చంగా వాసే! అలా అంటే కాదంటాడు కొంటెతనానికి. తమ స్వప్నాలఫలం! వాసు ఇన్నాళ్ళనుండి తనపట్ల పరధ్యానంగా ఉన్నా వీణ్ణిచూసేగా ఓదార్చుకుంది! వాడి బోసినవ్వులలో భావాలను, తప్పటడుగుల్లోని తాళధ్వనులను, సెమలికన్ను పుచ్చుకుని రంగుల్ని పరీక్షిస్తున్న గంభీరవదనాన్ని, అల్లాంటివాడి చేష్టల్ని అర్థం చేసుకుని, తనలో మాసిపోయిన పసితనపు పసిడి తలపులను నెమరువేసుకుంటూ పిచ్చివాసుని క్షమించేసింది.

నిద్రపోతున్న బాబిగాణ్ణి వదలి దక్షిణ ప్రక్క కిటికీల్లోంచి తోటలోనికి చూస్తూ నిల్చుంది విశాల. అప్పుడే పక్షులు పూలకు మేలుకొలుపులు పాడుతున్నాయి. మత్తుగా వచ్చే సన్నజాజుల సువాసనలు ఏవో మూగ భావాల్ని కదిలిస్తున్నాయి. పడకగదికి దగ్గరగా కావాలని వాసు స్వయంగా నాటిన సన్నజాజిని రోజూ నీళ్ళుపోసి పెంచింది. పూవులంటే వాసుకి ఆపేక్ష. సన్నజాజుల్ని ప్రక్కమీదపరచి నిద్రపోవాలన్నాడు ఒకసారి. తను ఏరి పరిచింది. నీరసంగా జాలిగా నవ్వే పువ్వుల్ని చూసి కన్నీళ్ళతో ఏరి పదిలంగా ప్రక్కన పెట్టిన వాసుని హృదయానికి హత్తుకుంది. కొమ్మమీదినుంచి రాలిపడిన చిలుక కూనను తీసుకొచ్చి పెంచి స్వేచ్ఛగా వదలివేసిన వాసు కళ్ళల్లో మెదిలాడు. "నింగి, నీలి సముద్రము కలిసే చోటుకి రెక్కలు కట్టుకొని ఎగిరిపోయి కాలానికి సంకెళ్ళు వేద్దామా" అని తన కళ్ళలోకి చూసి అమాయకంగా అడిగిన వాసు కంటిపాపలో కన్నీటికణమై కరిగి పోవాలనుంది, తను ఆరోజు వీచిలో, ఆ ఘట్టాన్ని తల్చుకుంటే వాసును తనెందుకు ప్రేమిస్తోందో అస్పష్టంగా స్ఫురిస్తోంది.

ఆ భావావేశంలోని అనుభూతికి పొర్లి వచ్చిన కన్నీళ్లను చెంగులో తుడుచుకుంది. వాసును తను అనుమానించలేదు. తన స్నేహితురాళ్లంతా చెప్పినట్లు తనలో రసానుభూతిని పొందలేక సుశీలదగ్గరకు పోతున్నాడా? అదే నిజమయినా వాసును తను నిందించదు. అతడు తనహృదయప్రాంగణములో మొలకెత్తించిన ప్రేమలతలు కుసుమాలసువాసనలనే అనుభవిస్తూ మన్నించగలదు. తను ఇన్నాళ్లుగా ఆర్జించిన

సాధారణంగా పిల్లలు తలుచుకునే దేవుడిముఖం అచ్చు వాళ్లమ్మ ముఖంలాగే వుంటుంది.

—జె. ఎమ్. బారీ]

విజ్ఞానం, సంస్కారం తనలో ఈ ద్వైభావాన్ని రేకెత్తించడానికి తావియ్యవు. అతడామెను తనకంటే ముందే ఎఱుగునట! అయితే తను పొందిన ప్రేమానుభూతి చంచలము. అసలు అనుభూతికి అశాశ్వతత్వము ఎక్కడిది? అది ఒకక్షణమే అయినా, క్షణం అశాశ్వతం కాదుగా! అయినా తను అసూయాగ్నిజ్వాలల్లో కాలిపోదు. వాసు పట్ల తను అమృతమూర్తిగానే ఉండగలదు. ఆ పవిత్రత, ఉదాత్తత, స్థైర్యము ఉన్నాయి. ఆ భావంతో ఏదో నూతనోత్తేజంతో పళ్లు పొంగినట్లైంది. సుశీలను తీసుకొచ్చి ఇక్కడే ఉండమని చెప్పాలని నిశ్చయించుకుంది.

బయట దట్టంగా ఆవరించిఉన్న పొగమంచు తెరల్ని తెల్లని కాంతిరేఖలు ఆవరించి వింతసోయగాన్ని చేకూరుస్తున్నాయి. తూర్పుప్రపంచానికి వీడ్కోలు చెబుతు మెల్లగా పడమటికి తరలిపోతున్నాడు చంద్రుడు దిగులుతో. గేటుతలుపు తీసుకుని వస్తున్న వాసునిచూసి సంతోషంతో తలుపు తీసి నిల్చుంది. ప్రశాంతంగా లోనికివచ్చాడు వాసు. "వాసూ," అంటూ కౌగలించుకుంది.

ఎన్నోయుగాలుగా మరోలోకంలో ప్రియునిరాకకోసం వేచిఉన్న ప్రేయసిలా. తడిగా తగిలిన తలను తడిమి చూసి, "మంచులో తడిసిపోయావు. జలుబు చేయదూ? ఏదీ", అంటూ చెంగుతో తల తుడిచింది. నిశ్శబ్దంగా తుడిపించుకుంటున్నాడు.

"అయితే ఎక్కడి కెళ్ళావు వాసూ?" అడిగింది తుడుస్తూ.

"సుశీలదగ్గరకు," అన్నాడు ముభావంగా.

ఎంచేతో అల్లాంటి సమాధానం రాకుండా ఉంటే బాగుండు ననుకున్నది విశాల. వేరొకసమాధానం ఇస్తే ఎంతబావుండేది! చిన్న అబద్ధం ఆడినా సంతోషించేది. చేదుగా ఉండే నిజాలెవరికికావాలి? కానీ వాసుకి అబద్ధం చెప్పడం చేతగాదు. అయితే తన మనోభావాలు ఎటుతీసికెళ్తున్నాయి? క్షణంసేపు శరీరమంతా అసూయతో వణికి పోయింది. తనలో లేదనుకున్న ఆ విషభావం అంతరహస్యంగా నిక్షిప్తమైఉందా? "ఆ సుశీలను ఇక్కడికి తీసుకురాకపోయారు?" అంది అప్రయత్నంగా. అనుకోనివిధంగా అంతర్యంలో అణిగిఉన్న కల్మషమంతా ఆ మాటల్లో బయటికివచ్చేసింది.

"తీసుకువద్దామనే అనుకున్నాను," అన్నాడు మరో ప్రపంచంనుండి మాట్లాడుతున్నట్లు ఆమె భావాల్ని గమనించని వాసు.

ఆ సమాధానంతో ఆమె మనసు కుంచించుకుపోయింది. మనోనిగ్రహంలో గల నమ్మకాలన్నీ సడలిపోయాయి. మనోవల్మీకంలో విషసర్పాలు బుసలుకొడుతున్నాయి. తాను నిస్సహాయ. వాసులో తను నమ్మకొన్న కోలాహలం జీవిత సంగ్రామములో ఆధ్యాత్మికంగా ఓటమి నంగీకరించడమే. ఒక సామాన్య వ్యక్తియొక్క ప్రేమకు హద్దులుంటాయి. వాసు తనవాడు; తన సొత్తు. మరొకరికి అతని హృదయంలో స్థానం ఉన్నదని తెలిస్తే సహించగల హృదయవైశాల్యం తనకు లేదు. ఆ నిజాన్ని ఇప్పటివరకు ఒప్పుకోలేక పోయింది.

వాసు చెప్పుకుపోతున్నాడు: "నిన్ను సుశీలకు పరిచయం చేదామనుకున్నాను. కాని అలా జరగలేదు. నాకు చిరపరిచితురాలైన సుశీల—ఎన్నాళ్లనుంచి క్షయతో బాధపడుతోందో—ఒకగంట క్రితమే చనిపోయింది."

అవి మాటలు కావు: హృదయంలోని బాధ ముక్కలై మాటలుగా గొంతునుండి ఊడిపడ్డాయి.

నిర్ఘాంతపోయింది విశాల. జీవితంలో ఏనాడూ ఒంటరితనాన్ని ఊహించుకుని,

(62-వ పేజీ చూడండి)

# ★ విశాల భావాలు ★

(16 వ పేజీ తరువాయి)

ప్రపంచంలోని బాధంతా తన కోసమే సృష్టింపబడిందని కుమిలిపోయి, తనమీద తనకే జాలివేయగా, సానుభూతిమూలే సహోదరుడు మానవకులంలోనే లేకపోలేదటు వంక, పక్షులవంక నక్షత్రాలవంక ఆపేక్షగా చూస్తూ కన్నీళ్ళతో నిరీక్షించడం ఒక వేదాంతదృష్టి. ఆ మిధ్యాదృక్పథంతో విశాల నిర్మించుకున్న ఏవో ఊహాసౌధాలు కూలిపోయాయి. తననుండి సానుభూతిని కాంక్షించే సంఘటన ఎదురొక్కవడంలో కాతొకురాలయింది. గమ్యమంటూ లేకుండా శూన్యంలో విడిచిన బాణంలా వ్యర్థమయిన భావావేశం గుండెల్లో గూడుకట్టుకొని బరువెక్కింది.

“అదంతా ఒకగాధ విశాలా. నీకేదో ఒక రోజున చెప్పవలసి వస్తుందని నాకు తెలుసు. అన్ని విధాలా పరిపూర్ణ ప్రేమమయి సుశీల తన సర్వస్వాన్ని నా కర్పించింది కాని ఎందుచేతో ఆమెను నా జీవితంలో భాగస్వామినిగా స్వీకరించలేకపోయాను. సృష్టిలో ఏ వ్యక్తీ ‘ఇది నాది’ అని అనుకోలేని వస్తువులాంటి దివ్యమూర్తి ఆమె. నీలాకాశము, నీలిసముద్రము, వెలుగు చీకట్లు, పూలు, సూర్య చంద్రులు, మిలమిలలాడే తారకలు——ఇంకా ఇంకా అనేకం కూడిన ఈ విశాలవిశ్వం ప్రతిఒక్కరిలోను దాగున్న దైవత్వాన్ని ప్రతిఫలిస్తాయి; ఏదో ఒక అద్వితీయభావం, మహత్తర చైతన్యం కలుగజేస్తాయి. అల్లాంటి వ్యక్తి సుశీల. నాకే అర్థం గాని నా వ్యక్తిత్వంలో శుద్ధస్వరూపాని కందని భావంలా ఇమిడిపోయింది. కానీ కలువకు మంచిలా నీవు నా లోక స్వరూపాన్నిచ్చి దిద్దగల మానవమూర్తివి. అందుకే నేను నీవాణ్ణయ్యాను. నన్ను లాలించి సాకావు. నాకోసం విరహంలో ఆమె కాలిపోయి కళాసృష్టి చేసింది. నిన్ను చూసుకుని నీలో నాకలల్ని పండించుకున్నాను. బాధామయప్రేమలో తన స్వప్నాల్ని యదార్థం చేసుకోవడానికి యత్నించిందామె. నీవు నన్ను ప్రేమించావు ఆమె నన్ను ఆరాధించింది. ఆమె ఆధ్యాత్మిక స్వరూపం నాలో ఐక్యమైంది. మరణించిన వ్యక్తులు తమకు వారసులుగా కొంతమందిని విడిచి మరీ వెడతారు,” అన్నాడు వాసు.

ఆ కాళ వాణి మాట్లాడుతున్నట్లున్నది విశాలకు. మరణించి చిరంజీవియైన సుశీలపై ఆమెకు అసూయ అధికమయింది.

“ఆమె కావ్యమేమిటో తెలుసా?” అడిగింది అనంతంలోకి చూస్తూ.

“తెలుసు. కనుకనే ఆమె, నాకు జీవాన్ని పోయగల నీకు తన అంతిమ గ్రంథం ‘ఎర్ర గులాబి’ని అంకితం చేసింది” అని చెప్పి మాన్యుస్క్రిప్టును చేతికిచ్చాడు.

అది తీసుకుని అతని భుజాలపై వాలిపోయి కాలిపోయే అపవిత్రతను కన్నీళ్ళగా కార్చుకుని తనను పునీతం చేసుకోవాలని యత్నించింది విశాల. విస్తృతమైన విశాల భావవాహిని మానవత్వపు రహదారులు తప్పి ఎడారులలోనికి ప్రవహించి ఇంకిపోలేదు.

వాసిగాడు లేచాడు కాబోలు! వాడి కేరింతాలకు ఇద్దరు లేచుకుని దగ్గరకువెళ్లారు. వాసు తన కౌగిలిలో పొదువుకున్నాడు వాణ్ణి. సూర్యుని లేతకిరణాలలో ఆమె వదనం వింత స్నిగ్ధత్వంతో మెరిసింది. నవ్వుతూ వాసు కళ్ళలోనికి చూస్తూ నిలబడిపోయింది విశాల. విశాలప్రపంచం తన వైశాల్యాన్ని కోల్పోయి మితమై, మరింత పరిమితమై ఒక్క వాసుమాత్రమే కన్పిస్తున్నాడు - మె కళ్ళకు. ★

# ★ ఋణానందలహరి ★

[13-వ పేజీ తరువాయి]

ఇచ్చేసింది. ‘ఈ జన్మకి మీ ఋణం తీర్చుకోలేను’ అంటూ నువ్వు సగర్వంగా వెళ్లిపోయావు.

ఆ రోజున ఆమెని అప్పడిచ్చిన వాళ్లు ఈ అప్పు గురించి ఒకమాట అన్నారా. ఒక పోలీసు చేశారా...సాయంత్రానికి ఋణకర్తుడు ఇంటికి వస్తూనే, జరిగిన ఓఘాయిత్యం విని నిలువునా కుప్ప కూలిపోయాడు. మూడు దినుసులేచాక, కూతుర్ని, పురుక్తిద్వం పట్టినా పరిశని కొద్దిపాటి ఘాటుమాటలతోనే తిట్టిపోశాడు.

సుందరి చిన్నబుచ్చుకుంది. మళ్లీ ఆమె కోలుకోలేదు. అంతేకాదు ఎవరొచ్చి అడిగినా అడక్కపోయినా పనిమల్లే పిలిచి అప్పులిచ్చేసేది డబ్బు. అదిచూసి తండ్రి ఋణ శాస్త్రజ్ఞులను పిలిచి చూపించాడు. ఇచ్చిన పెద్దఅప్పు మళ్లీ రాబట్టుకోవడమే మందన్నారు.

పుచ్చుకున్న వాడు ఋణదత్తుడు! మరొడూ మరొడూ కాడు. ఎలాగ? అని విరాళపడ్డాడు తండ్రి.

చాలా ఆలోచించి చివరకి ఋణసుందరిని నీకిచ్చి పెళ్లి చేసేశాడు బతికున్నన్నాళ్లూ కూడా ఉంటావు కాబట్టి వసూలు చేసుకో అని. కాని ఆజన్మలో అప్పులుతీర్చే శ్రద్ధ నీకూ లేదు; శక్తిలేదు నీకు నీదగ్గిర ఉన్నదంతా అప్పుచేసిందే. అమెకు పనికిరాదు. నువ్వు సంపాయించగా చూసి వసూలు చేద్దామని కాచుకుని కాపురం చేసింది. అంతలోకి ఆజన్మం అయిపోంది

పక్క జన్మలో నువ్వు వడ్డీ వ్యాపారస్తుడివి. ఒకరికి అప్పులివ్వడమేతప్ప తీసుకోడం నీకు పనికాదాయె మీయింట నౌకరుగా పుట్టిన సుందరి ఆజన్మంతా చూసిచూసి విసుగు చెందేవరకూ నువ్వు ‘ఇల్లుమారి’ సుగ్రం అయ్యావు. ఈపిల్ల మళ్ళీ ఆడపుట్టుకై పుట్టి నీతో జతగట్టి అప్పు వసూలు చేయలేకపోయింది ఒక వాయిదా కట్టావో లేదో నువ్వు తొడుక్కున్న సుగ్రానికి గడ్డిపరకలు మొల్లాయి.

పోయిన జన్మలోనో ఆ పక్కదాంట్లోనో ఈవిడ నీ కొడుకై పుట్టి, నానా శోభా పెట్టి చాలవరకు అప్పు వసూలు చేసింది. తరవాత ఓసారి నువ్వు గంపశ్లోగంపై పుట్టావు. ఈవిడ నీ కడుపున పుట్టింది. నీకొక్క పంవచ్చి తిట్టిపోయావు. పిల్లకి కొంచెం భాష తెలిసేదాకా ఆగి తిడదామనుకుంటున్నావు అంతలోకే కాలాతీతం అయిపోయి ‘ఇల్లు’ మారిపోయావు. ఈసారి ఓ మంచివాడి కడుపున పడి కొంచెం పెరుగుతూనే అప్పు తీర్చి పారెయ్యాలనుకున్నావు. ఇంకా చాలా పథకాలు వేసుకున్నావు. ఆ జన్మలో తొడుక్కున్న శరీరానికి, దానికి పెట్టిన పేరుకీ పేరూ గ్రాటూ తెద్దామని ఓ రోజున దానికి దెబ్బ తగిలింది. తరవాత దాని మూలాన్నే శాలీ పాడైపోయింది. అనుకున్న పనులు ఆగిపోతాయని, దానికి ఎన్నో మరమ్మతులు చేయించావు. మానికలు వేయించావు ఆజన్మలోనే ఈవిడకి చాలావరకు అప్పు తీర్చేశావు. ఇంకో పదిగరపోలుందనగా ఈవిడ గల్లంతైపోయింది. ఇప్పుడు ఈ జన్మకి మీరు నాగు పాములై పుట్టాక, ఇదిగో ఆ మిగతా డబ్బు కోసం నీ పెళ్లామై నానా అవస్థలూ పెడుతోంది.

మొన్న నిన్ను పట్టుకున్న పాములాడికి ఈవిడ ఆమధ్య ఓజన్మలో పదివరహాలు బాకీ. నువ్వేలాగా ఈవిడికో పదివ్యాలిగదా. అవి నీద్వారా ఇప్పించేస్తే ఇటు తనకి నీబాకీ, అటు వాడికి తనబాకీకూడా ఒక్కసారే చెల్లిపోతాయనీ, ఎవరిదారిన వాళ్ళుపోయి కొత్తవారిదగ్గర అప్పులు చేసుకోవచ్చనీ ఊహపడి, నిన్ను వాడికి దొరికిపొమ్మంది. వాడు నిన్ను అమ్మి నాలుగు కాసులు చేసుకు పోవచ్చుగాని, తెలిక కోరలు పీకేశాడు పాపం. ఇప్పుడు— (ఇంకావుంది)